మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

బుధవారం 12 జూన్ 2024 పేజీలు 8

# బెస్ట్ అవైలబుల్ పాఠశాలకు లక్కీ డిప్ ద్వారా ఎంపిక

## - జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ఎస్సీ విద్యార్థులు ఉచితంగా చదివేందుకు నిబంధనల ప్రకారం లక్కి డిప్ ద్వారా ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. మంగళవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చేరేందుకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులను వారి తల్లిదండ్రుల సమక్షంలో జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేశారు. జిల్లాలో నిర్దేశించిన ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటవ తరగతిలో చేరేందుకు 57 సీట్లు (నాన్ రెసిడెన్షియల్), ఐదో తరగతిలో చేరేందుకు 59 సీట్లు (రెసిడెన్షియల్) కేటాయించగా మొత్తం 833 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. వీరిలో 33% రిజర్వేషన్లు బాలికలకు కేటాయించగా, మిగిలిన సీట్లను జనరల్ కోటాలో లక్కిడిప్ తీసినట్లు మిగతా 2లో

### పారదర్శకమైన ప్రజా పాలన అందించేందుకు

# అధికారులు సహకారం అందించాలి

## - రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ప్రజలు మెచ్చే విధంగా, పారదర్శకమైన ప్రజా పాలన అందించేందుకు అధికారులు తమ వంతు సహకారం అందించాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వనపర్తి జిల్లాలోని కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన వీపనగండ్ల, చిన్నంబావి, పానగల్ మండలాలకు సంబంధించిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పై మంగళవారం వనపర్తి జిల్లా ఐ.డి.ఒ.సి సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలు మెచ్చే విధంగా పారదర్శకమైన ప్రజాపాలన అందించేందుకు కృత నిశ్చయంతో ఉందని అందుకు ఆయా శాఖల అధికారులు పూర్తి సహకారం అందించాలని సూచించారు. ముందుగా వైద్య ఆరోగ్య శాఖ పై సమీక్ష నిర్వహించారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రమైన తాగు నీరు, పరిశుభ్రత, వైద్య సదుపాయం అందుబాటులో ఉండాలని తెలిపారు. పరిశుభ్రమైన తాగు నీటిని అన్ని కుటుంబాలకు సమానంగా అందించే విధంగా ఆర్.డబ్లు.ఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలి. గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, వచ్చిన నిధులను ఆయా గ్రామ పంచాయతీలకు ప్రతులు పంపించి పారిశుధ్య పనులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వీపనగండ్ల, చిన్నంబావి మండలాలకు అంబులెన్స్ సౌకర్యం కల్పించండి. అవసరమైన నిధులను అందిస్తాం. కలెక్టరేట్ నుండి పెట్రోల్, లూబ్రికెంట్, డ్రైవర్ ఖర్చులు భరిస్తామని సూచించారు. రేమద్దుల గ్రామంలో నిర్మించిన ఆరోగ్య కేంద్రాన్ని ఆధీనంలోకి తీసుకొని వైద్య సేవలు అందించేం దుకు మల్టీ లెవల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్‌ను నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



**- విద్యా శాఖ :** జిల్లాలో మొత్తం విద్యార్థులు ఎంతమంది, ఉపాధ్యాయులు ఎంత మంది, ఉపాధ్యాయులు ఖాళీలు ఎన్ని ఉన్నాయని విద్యా అధికారినీ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుండి పదవ తరగతి వరకు 54,306 మంది మిగతా 2లో

### హెల్త్‌లెస్ సెంటర్‌గా...

# వెల్‌నెస్ సెంటర్

- వెంటాడుతున్న వైద్యుల కొరత
- రొటీన్ మందులు వ్రాస్తున్న వైద్యులు





**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగులు, మాజీ ఉద్యోగులు, జర్నలిస్టుల కుటుంబ సభ్యుల కోసం ఏర్పాటు చేసిన వెల్‌నెస్ సెంటర్లు సరైన వైద్యం అందక వెలవెలపోతున్నాయి. ఈ సెంటర్లకు వచ్చే వారికి సరైన వైద్యం అందక అపరిశుభ్రత వాతావరణంలో వెల్‌నెస్ సెంటర్లు హెల్ప్‌లెస్ సెంటర్లుగా మారిపోయాయి. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో పాత డియం & హెచ్‌ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెల్‌నెస్ సెంటర్ అపరిశుభ్రతకు నిలయంగా మారింది. అక్కడ పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది, రోగులను నామమాత్రంగా పరీక్షించి రొటీన్ మందులు వ్రాయడంతో సరైన వైద్యం అందడం లేదు అనే అరోపణలు వినిపిస్తున్నాయి. ల్యాబ్ టెక్నిషియన్లే కంప్యూటర్ ఆపరేటర్లుగా అవతారం వెత్తారు. కనీసం పారిశుద్ధం కరువైంది. పాలమూరు వెల్‌నెస్ సెంటర్‌ను పట్టించుకొనే వారే లేకా ప్రభుత్వ లక్ష్యం నీరు కారిపోతుంది. ఒకవైపు డాక్టర్లు లేక వైద్యం అందక మిగతా 2లో

# కల్తీ ఆహారం విక్రయిస్తే చర్యలు

## - హెూటల్స్, రెస్టారెంట్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల పై ఆకస్మిక తనిఖీలు
## - జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ మనోజ్



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని పలు హెూటల్స్, రెస్టారెంట్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల పై జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ మనోజ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో భాగంగా అపరిశుభ్రంగా ఉన్న వంట గదులను పరిశీలించారు అనుమానిత ఆహార నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం హైదరాబాదులో గల ల్యాబ్‌కి పంపించారు. రిపోర్ట్సులో కల్తీ అని తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఫుడ్ ఇన్స్పెక్టర్ మనోజ్ తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా హెూటలలో అపరిశుభ్రత కలిగిన, కల్తీ ఆహారం విక్రయించి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఇకపై తరచుగా ఆకస్మిక దాడులు కొనసాగుతాయని విక్రయ దారులు ముఖ్యంగా హెూటల్స్ నడిపేవారు ప్రజలకు నాణ్యమైన కల్తీలేని ఆహారాన్ని అందించాలని లేనిచో వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని హెచ్చరించారు ప్రజలు కూడా కల్తీ ఆహారాన్ని గుర్తిస్తే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు హెూటల్ యాజమాన్యాలు నిబంధనల ప్రకారం నడుచుకోవాలని లేని పక్షంలో చట్ట ప్రకారం హెూటల్ సీజ్ చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.



# వైద్యం, పారిశుధ్యం నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

## - ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్, మేజర్‌న్యూస్:** వర్షాకాలం నేపథ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, అధికారులు ఎక్కడా అపరిశుభ్రత లేకుండా చర్యలు తీసుకోవాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సూచించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వైద్య శాఖ, పారిశుద్ధ్యంపై అన్ని మండలాల యంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో వర్షాలు పెద్ద ఎత్తున పడే అవకాశం ఉందని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా కాలువల్లో పూడికతీత చేపట్టాలని సూచించారు. చెత్తా చెదారం లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, పారిశుధ్య సిబ్బందిని పూర్తి స్థాయిలో వినియోగించి అన్ని గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చేపట్టాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండటంతో... వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి, పూర్తి స్థాయిలో మందులు, అత్యవసర సామాగ్రి కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని అన్నారు. పల్లె దవాఖానాలు, పీహెచ్‌సీలలో సిబ్బంది అందుబాటులో ఉండాలని, ఎక్కడా ప్రజలకు అసౌకర్యం లేకుండా చూడాలని అన్నారు. మక్తల్ ఆసుపత్రిని జిల్లా ఏరియా ఆసుపత్రిగా మార్చేందుకు ప్రతిపాదన చేసినట్లు తెలిపారు. కర్ని పీహెచ్‌సీకి శాశ్వత భవనం, పల్లె దవాఖానాలకు భవనాలను రాబోయే రోజుల్లో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రెండు మూడు రోజుల్లో వ్యవసాయం, ఇరిగేషన్ శాఖలపై రివ్యూ నిర్వహించి, రైతులకు అవసరమైన అన్ని చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, సూపరిండెంట్ డా.రాజన్న, వైద్యులు, అన్ని మండలాల యంపీడీవోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ పాఠశాలకు లక్కీ డిప్ ద్వారా ఎంపిక

(మొదటిపేజీ తరువాయి)



చెప్పారు. అదేవిధంగా ఆయా తరగతిలో రిజర్వేషన్లు ఉన్న బాలికలు, జనరల్ కోటాలో పది మంది చొప్పున అదనంగా వెయిటింగ్ లిస్టులో ఉంచేందుకు విద్యార్థులను ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులు ఆయా తరగతుల్లో చేరకుంటే ప్రాధాన్య క్రమంలో వెయిటింగ్ లిస్టులో ఉన్న విద్యార్థులకు ఆ సీట్లు కేటాయిస్తామని జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ అధికారిని శ్వేతా ప్రియదర్శిని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 12న తమ దృవపత్రాలను తీసుకొని ఎస్సీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో యస్.సి కార్పోరేషన్ ఈడీ రమేష్ బాబు, జిల్లా విద్యాశాఖ అధికారిని ఇందిర, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్‌లెస్ సెంటర్‌గా .. వెల్‌నెస్ సెంటర్

(మొదటిపేజీ తరువాయి)

మరోవైపు ఉన్న ఉద్యోగులే అన్ని పనులు చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ఈ సెంటర్‌లో కనీసం శుభ్రత కూడా లేకుండా పోయింది. గతంలో వెల్‌నెస్ సెంటర్ పాత కలెక్టరేట్ బంగ్లాలో ఉండేది. ప్రస్తుతం పాత డియం & హెచ్ఓ కార్యాలయంలో ఉంది. ఉమ్మడి జిల్లా నలుమూలనుంచి వైద్యం చేయుంచుకోవడానిక ఉద్యోగులు, మాజీ ఉద్యోగులు జర్నలిస్టులు ఈ సెంటర్‌కు వస్తున్నారు. వీరికి సరైన వైద్యం అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం డెంటల్, ఎముకల డాక్టర్ మినహా అన్నిపోస్టులు ఖాళీగా ఉన్నాయి. వయస్సు రిత్యా వచ్చే షుగర్ వ్యాధిని చూసేందుకు వైద్యుడు లేడు. గతంలో ఒక్కడ పనిచేసిన డాక్టర్ రాజీనామ చేయడంతో ఖాళీ ఏర్పడింది. అతనికి తోడు మరో ఫిజీషియన్ కూడా రాజీనామ చేశారు. యంబిబియస్ డాక్టర్ల కొరత తీవ్రంగా ఉంది. ఈ సెంటర్ మొత్తానికి ఒకే ఒక స్టాఫ్‌నర్స్ విధులు నిర్వహిస్తుంది. నలుగురు కంప్యూటర్ ఆపరేటర్‌లు ఉండవలసినచోట ఇద్దరే ఉన్నారు. ఉన్న సహాయ సిబ్బంది అన్ని తామై విధులు నిర్వహిస్తూ రొటీన్ మందులు వ్రాస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఫార్మాసిస్టులు కూడా మందులు ఇస్తున్నారు. దంత విభాగంలో కూడా పండ్లను శుభ్రం చేయడానికి స్కేలర్ లేదు. ఫిజియో తరఫిలో కూడా ఇద్దరు సిబ్బంది మాత్రం ఉన్నారు. వెల్‌నెస్ సెంటర్‌ల్లో కనీస శుభ్రత లోపించింది. ప్రతిరోజు ఫినాయిల్‌తో శుభ్రం చేయాల్సిన ఫ్లోర్లు ఎక్కడ మురికి అక్కడే ఉంది. టాయిలెట్‌లలో సరిగ్గా నీరు రావడం లేదు. శానిటైజ్‌లేక దుర్వాసన వెదజల్లుతుంది. ఇన్‌ఛార్జీగా వ్యవహరిస్తున్న ఫిజియోతరఫిస్టు పనితీరు సరిగ్గా లేదు అని పలువురు విమర్శిస్తున్నారు. ఈ వెల్‌నెస్ సెంటర్‌ల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేసినట్లైయితే మెరుగైన వైద్య సేవలు అందే అవకాశం ఉంది అని పలువురు అంటున్నారు.

## విద్యార్థులందరికి పాఠ్యపుస్తకాలు పంపిణిచేయాలి

**- బడి మానేసిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**- జిల్లావిద్యాధికారి గోవిందరాజులు**



**వీపనగండ్ల. మేజర్‌న్యూస్:** పాఠశాలలు పునః ప్రారంభం అయినా వెంటనే ప్రతి విద్యార్ధికి ప్రధానోపాధ్యాయులు పాఠ్యపుస్తకాలను పంపిణి చేసి విద్య బోధనలో ఇబ్బంది కలుగకుండా చూడాలని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు అన్నారు. మంగళవారం వీపనగండ్లలోని బాలుర ఉన్నత. పిఎస్ పాఠశాలలను అయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎచ్ఎంలకు ఆయన పలు సూచనలు చేశారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచడంతో పాటు బడిమానేసినవిద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పాఠశాలలను ప్రత్యేకంగా ముస్తాబు చేసి పునః ప్రారంభించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను సత్వరమే పూర్తిచేసి విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. అనంతరం స్థానిక ఎంఆర్సిలో పాఠశాలల వారీగా జరుగుతున్న పాఠ్యపుస్తకాల పంపిణిని డిఈఓ పర్యవేశించారు. కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మణ్ నాయక్. ఎచ్ఎం లు. సిఆర్పీలు పాల్గొన్నారు.

# అధికారులు సహకారం అందించాలి

(మొదటిపేజీ తరువాయి)



విద్యార్థులు, 2026 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, 364 ఖాళీలు ఉన్నట్లు డి. ఈ. ఒ గోవిందరాజులు వివరాలు వెల్లడించారు. చిన్నంబావి, వీపనగండ్ల మండలాల్లో కొరత ఉన్న సబ్జెక్టు టీచర్లను నియమించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పెద్దదగడ, పెద్ద మరూర్ లోని ప్రభుత్వ పాఠశాల, ఉన్నత పాఠశాల మొత్తం 4 పాఠశాలలకు కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కార్పొరేట్ పాఠశాలల్లో సైతం లేని విధంగా అన్ని వసతులు కల్పించాలని, వీటిని రెసిడెన్షియల్ పాఠశాల మాదిరిగా ప్రత్యేక బోధన అందించేందుకు అవసరమైన ఉపాధ్యాయులను నియమించాలని, ఉదయం, సాయంత్రం అల్పాహారం అందించేందుకు సైతం అవసరమైన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలియజేశారు. వనపర్తి జిల్లాలోనీ అన్ని పాఠశాలలకు బాల బాలికలకు అవసరమైన మరుగుదొడ్లు రన్నింగ్ వాటర్ సౌకర్యం తో ఏర్పాటు కావాలని ఆదేశించారు. యుద్ధప్రాతిపదికన పనులు చేసి 15 రోజుల తర్వాత ఎక్కడా మరుగుదొడ్ల సమస్య లేకుండా చూసుకోవాలని సూచించారు. పాఠశాలలను ప్రతిరోజూ పరిశుభ్రం చేయించే బాధ్యతను పంచాయతీ సెక్రటరీకి అప్పగించాలని సూచించారు. ప్రతి పాఠశాలలో పెద్ద సైజు చెత్తకుండీ ఏర్పాటు చేయాలని సూచించారు . ఉపాధి హామీ ద్వారా పనులు చేయాలనుకునే ప్రతి ఒక్కరికీ జాబ్ కార్డులు జారీ చేసి పనిదినాలు పెంచాలని ఆదేశించారు. లేబర్ కాంపోనెంట్ పెంచి మెటీరియల్ కపోనెంట్ అధికంగా మంజూరు అయ్యే విధంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.

**- పంచాయతీ రాజ్ :** సీసీ రోడ్లు, బి.టి రోడ్లు మంజూరు అయిన వాటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ కార్యనిర్వాహక ఇంజనీరు ను ఆదేశించారు. టెండర్ అయి సకాలంలో పూర్తి చేయని కాంట్రాక్టర్లకు 60 సి సెక్షన్ కింద నోటీసులు జారీ చేయాలని, ఇంకా టెండర్లు పిలువని వాటికి వెంటనే టెండర్లు పిలిచి పనులు పూర్తి చేయించాలని ఆదేశించారు. పని పూర్తి చేసిన వాటికి వెంటనే మెజర్మెంట్ బుక్ పూర్తి చేసి ఎఫ్.టి. ఒ అప్లోడ్ చేయాలని సూచించారు. పాన్ గల్ నుండి కదిరేపాడు బి.టి రోడ్డు ను త్వరగా రెన్యువల్ చేయాలని అదేవిధంగా తూముకుంట పి. ఆర్ రోడ్డు, జడ్పీ జటప్రోల్ వయా గోప్లాపూర్ రోడ్డు ను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు అవసరమైన కుటుంబాలకు ఉపాధి హామీ పథకం కింద మరుగుదొడ్లు మంజూరు చేయాలని సూచించారు. కిందిస్థాయి ఉద్యోగులకు వాట్సప్ ద్వారా తగిన సమాచారం ఇవ్వాలని అధికారులను సూచించారు.

**- విద్యుత్ శాఖ :** విద్యుత్ శాఖ ద్వారా రైతులకు ఇబ్బంది పెట్టే పని చేయవద్దని ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు కఠినంగా తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ఎంతమంది రైతులు వ్యవసాయ కనెక్షన్ల కు దరఖాస్తు చేసుకున్నారు, వాటి పురోగతి ఎంటి అని విద్యుత్ అధికారులను ప్రశ్నించారు. విద్యుత్ ఎస్.. ఈ లేకపోవడంతో విద్యుత్ సమస్యల పైన మూడు మండలాల నుండి వచ్చిన 24 ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ కు అప్పగిస్తూ సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై పూర్తిస్థాయి నివేదికను వారం రోజుల్లో ఇవ్వాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను సూచించారు. విద్యుత్ అధికారులు ప్రజల సమస్యలను వినడం లేదని పెడచెవిన పెడుతున్నారని వచ్చిన ఫిర్యాదు పై కలెక్టర్ స్పందించారు. ప్రజలు తమ సమస్యలను ఏ శాఖకు సంబంధించిన ఫిర్యాదులను ఇచ్చిన అధికారులు వినాలని వాటిని పరిష్కరించేందుకు అవసరమైతే పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఆదేశించారు. పట్టించుకోకుంటే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు.

**- మిషన్ భగీరథ :** మిషన్ భగీరథ నిర్వహణ లోపం వల్ల శుభ్రమైన నీరు రావడం లేదని ఇది ఎంతమాత్రం ఉపేక్షించేది కాదని మంత్రి అన్నారు. గోపాల్ దీన్నె రిజర్వాయర్ నుండి వీపనగండ్ల, పాన్ గల్, చిన్నంబావి మండలాలకు వచ్చే మిషన్ భగీరథ నీరు పచ్చగా వస్తున్నాయని, నిర్వహణ లోపం ఎక్కడుందని మిషన్ భగీరథ అధికారులను మంత్రి ప్రశ్నించారు. రేపటి నుండి జిల్లాలో పరిశుభ్రమైన నీరు రాకుంటే మాత్రం చర్యలు తీసుకోడానికి వెనుకాడమని హెచ్చరించారు.

**- వ్యవసాయం :** జిల్లాలో విత్తనాలు, ఎరువుల నిల్వల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విత్తనాలు, ఎరువులను కొరత లేదని ఎక్కడైనా నకిలీ విత్తనాలు అముతున్నట్లు రైతులు గుర్తిస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదులు చేయాలని సూచించారు.

**- ఉద్యాన శాఖ :** 2022 సంవత్సరంలో పాన్ గల్ మండలంలో కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కాలువ తెగిపోవడం వల్ల ఒక రైతుకు చెందిన 45 మామిడి చెట్లు వేళ్ళతో సహా కొట్టుకుపోయిందని ఫిర్యాదు చేస్తే ఇప్పటి వరకు చర్యలు ఎందుకు తీసుకోలేదని ఉద్యానవన శాఖ, ఇరిగేషన్ శాఖ అధికారులను నిలదీశారు. ఇలాంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా చూసుకోవాలని, వెంటనే పంట నష్టం అంచనా వేసి పంపించాలని ఆదేశించారు.

**- ఇరిగేషన్ శాఖ :** భీమ, కల్వకుర్తి, పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించి ఇంకా ఎన్ని ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉందని ప్రశ్నించారు. 700 ఎకరాలకు అవార్డు పాస్ చేయాల్సి ఉందని ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ సమాధానం ఇచ్చారు. భూసేకరణ కు సంబంధించి మొత్తం ఎంత మంది రైతులు, ఎన్ని ఎకరాలు వాటి సర్వే నెంబర్ తో సహా అవార్డు పాస్ చేసేందుకు ఉన్న అడ్డంకుల పై సమగ్ర నివేదిక వారం రోజుల్లో ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. చిన్నంబావి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించిన సమస్యలు, చెల్లె పాడు గ్రామంలో 700 ఎకరాలకు సాగు నీరు అందించేందుకు ఉన్న సమస్యల పూర్తి నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం రెవెన్యూ శాఖకు సంబంధించిన ప్రజల భూ సమస్యలు ఫిర్యాదుల పై ఫిర్యాదు వారీగా రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, జిల్లా అధికారులు, ఆర్డీవో, తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల పునఃప్రారంభం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పాఠశాలల పునఃప్రారంభం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. పాఠశాలలు వేసవి సెలవు అనంతరం ఈ విద్యా సంవత్సరంలో బుధవారం నుండి పాఠశాలల పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యా శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ రేపటి పాఠశాలల పునఃప్రారంభం ఒక పండగ వాతావరణాన్ని కల్పించాలని అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పాఠశాలల అలంకరణతో పాటు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సెలవుల అనంతరం విద్యార్థులు తిరిగి పాఠశాలకు వెలుచున్న సందర్భంగా పిల్లలకు ఒక పండగ వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, జిల్లా విద్యా శాఖ అధికారి గోవిందరాజులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన అవసరం

**- ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి - ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ ఎండి మన్సూర్**



**లింగాల,మేజర్ న్యూస్:** ఆర్థిక అక్షరాస్యత పై ప్రతి ఒక్కరికి సంపూర్ణమైన అవగాహన కలిగి ఉండడం అవసరమని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని లింగాల ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ ఎండి మన్సూర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని శాయిన్ పేట గ్రామంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న కూలీలకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు సేవలను గ్రామీణులకు చేరువ చేయడానికి తమ సంస్థ కృషి చేస్తుందని అన్నారు. బ్యాంకులపై అవగాహన లేని వ్యక్తులు కూడా ఎటువంటి భయాందోళనకు గురికాకుండా బ్యాంకు వెళ్లి ఖాతా తెరుచుకునే విధంగా శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు. క్షేత్రస్థాయిలో అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి బ్యాంకు సేవల పట్ల వారి సందేహాలను నివృత్తి చేస్తున్నట్లు తెలిపారు. ఖాతా తెరవడానికి అధికారులకు సమర్పించవలసిన పత్రాలు గూర్చి వివరించారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన ఇన్సూరెన్స్, బాలికల కోసం సుకన్య యోజన పథకం చేయించుకోవాలని అన్నారు. ఎలాంటి మోసపూరిత, సైబర్ క్రైమ్ కు లోను కాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేస్తే వ్యక్తిగత వివరాలు చెప్పవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అధిక సెల్ ఫోన్ వినియోగం తగ్గించుకోవాలి : ఎంఎస్ఐ శ్రీ దేవి




**నారాయణపేటటౌన్, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పేట జిల్లా కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాలలో విద్యార్థులకు షీ టీం పోలీసులు సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వినియోగం వల్ల జరిగే అనర్థాలు, అధికంగా సెల్ఫోన్ వినియోగం వల్ల జరిగే అనర్థాలు, మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్, డయల్ 100, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, ఉన్నత ఉద్యోగాల అవకాశాలు, కాంపిటేటివ్ ఎగ్జామ్స్ లో ఎలా ప్రిపేర్ అవ్వాలి మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎస్ఐ శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులు అధికంగా సెల్ఫోన్ వినియోగం వల్ల సమయం, డబ్బు నష్టపోవడం జరుగుతుంది. ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ బెట్టింగ్స్ మొదలగు వాటికి దూరంగా ఉండాలని సామాజిక మధ్యమాలైన అయిన ఫేస్బుక్, వాట్సప్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ మొదలగు వాటిలో ఎక్కువ సమయం గడిపి కాలని వృధా చేసుకోరాదని, సెల్ఫోన్ కు అడాప్ట్ కారాదని సూచించారు. అలాగే సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాల గురించి తోటి స్నేహితులకు అవగాహన కల్పించాలని ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. విద్యార్థులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపరాదని అలాగే రష్ డ్రైవ్ చేయరాదని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదు అని ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ వినియోగించాలని సూచించారు. యువత మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్, మద్యం, గుట్కాలకు దూరంగా ఉండాలని వాటి వల్ల ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందని, విచక్షణ కోల్పోయి అనేక నేరాలకు పాల్పడడం జరుగుతుందని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు షి టీమ్ పోలీసులు బాలరాజు, సమీన, విద్యార్థులు మొదలవారు పాల్గొన్నారు.

## కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి -ఏఐటీయూసీ డిమాండ్



**నారాయణపేట, మేజర్ న్యూస్:** జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తూ విద్యార్థిని విద్యార్థులకు వంటలు వండి పెడుతున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు గత విద్యా సంవత్సరంలో చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను కట్టెల బిల్లులు గుడ్లు, ఆహార సరఫరా బిల్లులను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు నారాయణపేట జిల్లా కేంద్రం లోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేసి డిఈఓకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు సంవత్సరాల తరబడి కట్టుబానిసల్లాగా వెట్టిచాకిరి చేస్తూ శ్రమ దోపిడీకి గురవుతున్నారని, అప్పులు చేసి వడ్డీలకు తెచ్చి తాళిబొట్లు సైతం కుదువ పెట్టి విద్యార్థిని విద్యార్థులకు భోజనాలు వండి పెడుతున్నారని. ప్రభుత్వాలు మాత్రం వంట బిల్లులు ఇవ్వకుండా నెలల తరబడి పెండింగ్లో పెట్టుకోవడం భావ్యం కాదని అన్నారు. గత విద్యా సంవత్సరం లో చేసిన వంటల బిల్లులు కోడిగుడ్లు కట్టెల బిల్లులు ఇప్పటికీ చెల్లించలేదని. రెండు మూడు రోజుల్లో పాఠశాలు ప్రారంభమవుతుండగా ఇప్పుడు ఎక్కడికి వెళ్లి తెచ్చి పెడతారని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న పెండింగ్ బిల్లులను 3000 రూపాయల గౌరవ వేతనాన్ని వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు అదే రకంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ కార్మిక హక్కులు ప్రావిడెంట్ ఫండ్ ఈఎస్ఐ గ్రాట్యూటీ సౌకర్యంతో పాటు కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని 50 సంవత్సరాలు నిండిన వారికి 5 వేల రూపాయల పెంచని ఇవ్వాలని ప్రమాద మరణానికి 20 లక్షలు సహజ మరణానికి 10 లక్షలు రూపాయల బీమా పరిహారం ఇవ్వాలని వెంకటేష్ డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ తో పాటు జిల్లా కలెక్టర్కి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. స్పందించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష పలు సమస్యల పరిష్కారంకై ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన ఆందోళన సందర్భంగా కలెక్టర్ ని కలిసిన కార్మికులకు సమస్యలను త్వరగా పరిష్కారం చేసి, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కోయ శ్రీహర్ష కార్మికుల కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ నాయకులు కార్మికులు కే లక్ష్మి , రేఖ, అనంతమ్మ, మాణిక్యమ్మ, సత్యమ్మ, దేవమ్మ, సానమ్మ. జయమ్మ, లక్ష్మి, తిప్పమ్మ, వెంకటమ్మ, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ కూలీ డబ్బులు చెల్లించాలి

### - వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులుగోపాల్



**పెంట్లవెల్లి మేజర్ న్యూస్:** పెంట్లవెల్లి మండల కేంద్రంలో స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో ఏపీఓ మోహన్ కృష్ణకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గోపాలు మాట్లాడుతూ మండలంలో 10 గ్రామపంచాయతీలో దాదాపు 6 వారాల డబ్బులు పెండింగ్ లో ఉన్నాయని తక్షణమే పెండింగ్లో ఉన్నటువంటి కూలీలకు డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ఉపాధి కూలీలకు రోజు వారి కూలీ 600 రూపాయలు ఇవ్వాలని పని దినాలు 200 రోజులు పని దినాలు పెంచాలని కూలీలకు గడ్డపారలు,పారలు పనిముట్లు ఇవ్వాలని అన్నారు. ఎండాకాలంలో కూలీలు పని చేస్తా ఉన్న దగ్గర అర కోరా వసతులతో కనీస సౌకర్యాలు లేవని అన్నారు రోజు కూలి చాలా తక్కువ 100 రూపాయల లోపు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు శ్రీనివాసులు బండారి, రాజు లక్ష్మయ్య, బాలస్వామి, కొట్టే నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని మంత్రి సీతక్కను కోరిన జెడ్పి చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య



**గద్వాల మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కని జోగులాంబ గద్వాల జిల్లా జెడ్పి చైర్ పర్సన్, గద్వాల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరిత తిరుపతయ్య మర్యాద పూర్వకంగా కలిసి,గద్వాల నియోజకవర్గంలోని గ్రామపంచాయతీ లో గల నూతన సీసీ రోడ్లు, డ్రెయినేజీ,ఆర్ అండ్ బీ రోడ్లు, పంచాయతి భవనాలు లేని గ్రామ పంచాయతీలకు నూతన భవనాల నిర్మాణం పలు అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయాలని మంత్రి సీతక్కను జెడ్పి చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య కోరారు. అలాగే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తగా శానిటేషన్ లను పంచాయతి లకు అందించేందుకు గాను కృషి చేయాలని వినతిపత్రంలో సీతక్కకు సరిత తెలిపారు.

## క్షయ నిర్ధారణ పరీక్షలు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాణి పేట గ్రామంతోపాటు వస్పుల్ కొత్తపల్లి గ్రామంలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శివకాంత్ ఆధ్వర్యంలో క్షయ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగింది. 150 మందికి ఎక్స్రేలు 29 మందికి తేమడ పరీక్షలు నిర్వహించి వారికి తగిన మందులు ఇవ్వడం జరిగిందని డాక్టర్ శివకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ కుమార్ ఎస్ టి ఎస్ యాసిన్ ఎస్ టి ఎల్ తిమ్ములు వైద్య సిబ్బంది హెల్త్ అసిస్టెంట్ సంపత్ కుమార్ జంగయ్య దేవయ్య ఏఎన్ఎంలు రాజేశ్వరి పారిజాత అంజలమ్మ జ్యోతి ఆశా కార్యకర్తలు రాధిక యాదమ్మ సునీత పుష్పమ్మ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయండి



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలో ఎంపీ గా భారీ మెజార్టీతో గెలిచిన డాక్టర్ మల్లుకి శుభాకాంక్షలు తెలుపుతూ బుధవారం అచ్చంపేట పట్టణంలో కాంగ్రెస్పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే భారీ విజయచార్యాల్నీ విజయవంతం చేయాలని ఎన్ టి యు సి తాలూకా అధ్యక్షులు మహబూబాబాద్ ఐఎన్టీయూసీ పట్టణ అధ్యక్షులు ఎండి గౌస్ పాషా మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించే విజయోత్సవ ర్యాలీ సాయంత్రం 5:00లకు పట్టణంలోని జెఎంజె పాఠశాల నుండి నిర్వహించనున్నట్లు ఈ విజయోత్సవ ర్యాలీకి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, నాయకులు ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి, గద్వాల జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య,, నియోజకవర్గ ఇన్చార్జిలుపాల్గొంటున్నారని.కావున కాంగ్రెస్ శ్రేణులు ,అభిమానులు అందరూ పాల్గొని ర్యాలిని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు



**అచ్చంపేట మేజర్న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయి. ఫ్యూజ్ బాక్స్ వైర్లు చేతికిందే విధంగా ఉండడంతో ఏ క్షణంలో ఏం జరుగుతుందో ఏ ప్రమాదం ముంచుకోస్తుందో అని స్థానిక ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ప్రమాద భరితంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్లను అధికారులు గుర్తించి తక్షణమే కంచ ఏర్పాటు చేసి ప్రధాన రహదారుల మీద ఉన్న వాటిని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు వాటిని తొలగించి ప్రమాదాలను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ముచ్చింతలలో ఘనంగా బొడ్రాయి పండుగ ఉత్సవాలు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గ ,కౌకుంట్ల మండలంలోని ముచ్చింతల గ్రామంలో బొడ్రాయి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి మహిళ ఇంటి నుంచి బోనాలు ఎత్తుకొని, మహిళలు ఆలయానికి చేరుకున్నారు. ప్రత్యేక పూజానంతరం ముచ్చింతలలో ప్రత్యేక ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ప్రతి ఒక్కరూ బోనాల పండుగను కలిసిమెలిసి సంతోషం వ్యక్తం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముచింతల గ్రామ పెద్దలు యువకులు, మహిళలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులకు మెడల్స్ అందజేత



**మక్తల్ మేజర్ న్యూస్ :** మాస్టర్ బోడో ఖాన్ కరాటే ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు సమ్మర్ స్పెషల్ క్యాంప్ లో భాగంగా కరాటేలో శిక్షణ ఇచ్చి, పోటీల్లో నైపుణ్యం సాధించిన వారికి వివిధ బెల్టులు, సర్టిఫికెట్లను అందజేసినట్లు ఫౌండర్, చీఫ్ ఎగ్జామినర్ సయ్యద్ ఇస్మాయిల్ తెలిపారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు సెలవుల్లో కరాటే శిక్షణ ఇచ్చామని అన్నారు. కరాటే తో మానసిక ప్రశాంతత, శారీరక ఆరోగ్యం అందుతుందని తెలిపారు. దీంతోపాటు జులై 21న హైదరాబాద్ లో జరగనున్న నేషనల్ కరాటే కాంపీటిషన్ కు 20 మందికిపైగా విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు ఈకార్యక్రమంలో కరాటే మాస్టర్ ఆరిఫ్, విద్యార్థులు నందిని, విష్ణు, తజమూర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ





**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రములో ఉన్న ప్రాథమిక పాఠశాలలో స్కూల్ యూనిఫాం పంపిణీ చేశారు రేపటినుండి పాఠశాలలు ప్రారంభ మవుతున్న నేపథ్యంలో ప్రతి పాఠశాలలకు యూనిఫార్మ్ అందజేసినట్టు వారు తెలిపారు. హెచ్.ఎం. రఫియాసుల్తాన, మండల సమాఖ్య సిసి జయరాజ్, వివోఎ-2పద్మ,అందించారు. గ్రామసంఘము-2 అధ్యక్షులు-ఖాజబీ, అంగన్వాడి టీచర్స్ రజీయజయమ్మ వీరమ్మ, నాగమ్మ, సరోజమ్మ పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఖరితో మత్స్యకారులకు తీవ్ర నష్టం

### - మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** వర్షాకాలం మొదలైనప్పటికీ చేప పిల్లల పంపిణీ పథకంపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా మొదలు పెట్టడం లేదని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ అధ్యక్షులు గువ్వల బాలరాజు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి వద్ద ఉందని మత్సశాఖ అధికారులు ప్రభుత్వానికి లేఖ రాసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించక పోవడం విడ్డూరమని, వెంటనే మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని మొదలు పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## క్షయ నిర్ధారణ పరీక్షలు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్యాధికారి డాక్టర్ రాధిక ఆధ్వర్యంలో క్షయ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఉచిత ఎక్స్ రే క్యాంపు మరియు తేమడ పరీక్షలకు కౌకుంట్ల, ఇశ్రంపల్లి, రాజోలి, పుట్టపల్లి, రేకులంపల్లి, వివిధ ప్రాంతాల నుండి అనుమానిత క్షయ రోగులు వచ్చారు. 150 మందికి పరీక్షలు నిర్వహించి ,వారికి తగిన మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాధిక, డిటి సి ఓ సిబ్బంది, బాలరాజు, సత్యనారాయణ, ఐసిఎంఆర్ సిబ్బంది మరియు సందీప్, డాక్టర్ నవీన్ చారి, రాజన్న ఎం పి హెచ్ ఈ ఓ ,సుశీల ఎంపీ హెచ్ యస్, ఏఎన్ఎంలు, ఏ ఎస్ హెచ్ ఏ ఎస్ లు తదితరులు పాల్గొన్నారు.

# గృహజ్యోతి పథకం వరప్రదాయిని : కాంగ్రెస్ శ్రేణులు







**లింగాల, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహజ్యోతి పథకంలో భాగంగా జీరో విద్యుత్ బిల్లులు జారీ అవుతుండడం, లోక్ సభ ఎన్నికల కోడ్ ఈనెల 6న ముగియడంతో విద్యుత్ శాఖ అధికారులు గృహజ్యోతి పథకంపై దృష్టి సారించి విద్యుత్ బిల్లుల జారీ ప్రక్రియ వేగవంతం చేశారు. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి నెలలో 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించిన ప్రతి ఇంటి యజమానికి గృహజ్యోతి పథకం లబ్ధి పొందేందుకు అర్హులని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఆదేశానుసారం జనవరి నెలలో ప్రజల నుండి దరఖాస్తులను విద్యుత్ శాఖ అధికారులు స్వీకరించారు. లింగాల మండలంలో గృహ విద్యుత్ కనెక్షన్ కలిగిన వినియోగదారులు సుమారు 5000 మంది ఈ పథకానికి దరఖాస్తులు చేసుకున్నట్లు ట్రాన్స్కో ఏఈ అప్పలనాయుడు మంగళవారం తెలిపారు. వీరిలో ప్రస్తుతానికి తెల్ల రేషన్ కార్డులు,విద్యుత్ సర్వీస్ నెంబర్ల ఆధారంగా 2900 మందిని గృహ జ్యోతి పథకం కింద ఎంపిక చేసి లబ్ధిదారుల్లో ఎంతమంది 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగిస్తున్నారో వారికి క్షేత్ర స్థాయిలో సిబ్బంది జీరో బిల్లులు జారి చేస్తూ మీటర్ రీడింగ్ లు తీసి వినియోగదారులకు అందజేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తుదారుల్లో సాంకేతిక పరంగా తలెత్తిన కారణాలవల్ల ఈ పథకానికి ఎంపిక కాని వివరాల జాబితాను ఎంపీడీవో కార్యాలయానికి అందజేసినట్లు ఆయన తెలిపారు. దరఖాస్తుల్లో సరియైన వివరాలను వెల్లడించని కారణంగానే కొంతమంది ఈ పథకానికి ఎంపిక కాలేదని తెలిపారు. ప్రభుత్వం వెల్లడించిన మార్గదర్శకాల్లో లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అని చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. ఈ పథకానికి అర్హులైన వారు ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని తెలిపారు. అయితే గృహ జ్యోతి పథకం ఫిబ్రవరి నుంచే అమలు కావలసి ఉండగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ రావడం మార్చిలో ఈ ఎన్నికలు ముగియడం జరిగింది. అనంతరం ఏప్రిల్ నుంచి లోక్ సభ సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చి జూన్ 6న ముగిసింది. విద్యుత్ శాఖ అధికారులు మే నెల బిల్లులు జారీ చేస్తూ జూన్ నుంచి గృహ జ్యోతి పథకం అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. గృహజ్యోతిలో ఎంపికైన లబ్ధిదారుడు ఏప్రిల్ నాటికి వినియోగించుకున్న విద్యుత్ బిల్లు బకాయిలను చెల్లించాల్సి ఉంటుందని తెలుస్తుంది. విద్యుత్ మీటర్ లో 200 యూనిట్ల కంటే ఒక్క యూనిట్ ఎక్కువ నమోదైన బిల్లు ఎంత వస్తే అంత చెల్లించాల్సి ఉంటుందని ఈనెల 20తో బిల్లుల జారీ ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు. ఇంటి యజమాని వినియోగించే విద్యుత్ పై ఆధారపడి నెలవారి బిల్లు ఉంటుందని తెలిపారు. విద్యుత్ మీటర్ యందు 200 లోపు రీడింగ్ వస్తే ఆ నెలకు జీరో బిల్లు వర్తిస్తుంది. విద్యుత్ వినియోగం ఏ నెలలో నైతే 200 యూనిట్ల దాటితే జీరో బిల్లుకు బదులుగా మీటర్ పై ఆ నెలకి ఎంత బిల్లు వస్తుందో అంతా చెల్లించాల్సి ఉంటుంది. ప్రతి నెల విద్యుత్ వినియోగానికి అనుగుణంగా జీరో బిల్లు మారుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగం నియంత్రణలో ఉండడానికి, దుబారా కాకుండా క్రమ పద్ధతిలో పొదుపుగా విద్యుత్ వినియోగానికి ఇది దోహదపడుతుందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకం అమలు చేయడం అన్ని వర్గాలకు మేలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పూజారి వెంకటయ్య, అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ అన్నారు. బడుగు బలహీన వర్గాలకు గృహ జ్యోతి పథకం వరప్రదాయిని అని వారన్నారు.

## బీసీ కులాల గణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

### - బీసీసేనరాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్, బిసి సంక్షేమ సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్ బాబు



**గద్వాల మేజర్న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలని. ఆరు నెలల లోపు బీసీ కులాల గణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు ముగుస్తున్న బీసీ కులాల గణన, చేపట్టకపోగా, సకాలంలో నిర్వహించాల్సిన సర్పంచ్ ఎన్నికలను వాయిదా వేయడం వల్ల గ్రామాలలో అభివృద్ధి కుంటుపడుతుందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, బీసీ కులాల గణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు నిర్వహించాలని జోగులాంబ గద్వాల్ జిల్లా రెవెన్యూ కలెక్టర్ వెంకటేశ్వర్లు కు మెమోరాండం అందజేసిన బీసీసేనరాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్, బిసి సంక్షేమ సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్ బాబు లు మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒకేరోజులో సకలజనుల సర్వే నిర్వహించి సబండవర్గాల ప్రజల సంపూర్ణ సమాచారాన్ని, సేకరించిందని తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వారం గడువు లోపల రాష్ట్రంలోని బీసీల కులాల జనాభా గణన సంపూర్ణంగా చేపట్టవచ్చు అని, ఆలస్యం చేయడం కేవలం రాజకీయ కారణమేనని, తక్షణమే ముఖ్యమంత్రి, బీసీ కులాలగణన చేపట్టి, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించి సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, లేని యెడల బిసి సేన ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దామోదర్ శ్రీను యాదవ్, వెంకట్ రాములు, గొడుగు నర్సిములు,తదితరులు పాల్గొన్నారు.

## వట్టెం వెంకన్న ఆలయాన్ని సందర్శించిన త్రిపుర గవర్నర్

### - పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ సిబ్బంది





**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వట్టెం అడ్డగట్టు వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని మంగళవారం త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి సందర్శించారు ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలయం పరిసరాలు ఆహ్లాదకరంగా ఉన్నాయని ఎత్తైన పర్వతం పైన ఉండడంతో మనసుకు ప్రశాంతంగా ఉంటుందని ఇక్కడి ఆలయం ఇంతగా అభివృద్ధి చెందడం ఆనందించదగ్గ విషయమని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త సందడి రంగారెడ్డి తమకు ఎంతో సుపరిచితుడని గుర్తు చేశారు ఆలయాన్ని సందర్శించడం ఆనందంగా ఉందన్నారు అనంతరం ఆలయ పరిసర ప్రాంతాలలో మొక్కలు నాటారు అంతకుముందు మండల కేంద్రంలోని ఆనందగిరి లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని సందర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆయన వెంట మండల నాయకులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ సర్వేను పరిశీలించిన ఎంపీడీవో రాఘవ



**వనపర్తి రూరల్ , మేజర్ న్యూస్ :** వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం తండా గ్రామపంచాయతీ నందు మిషన్ భగీరథ సర్వే ను ఎంపీడీవో రాఘవ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రాఘవ మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో ఎన్ని కుటుంబాలకు మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ ఉన్నది, ఎన్ని కుటుంబాలకు లేదు అనేది రాబోయే పది రోజుల్లో సర్వే పూర్తి చేయమని సూచించారన్నారు. అందులో భాగంగానే పెద్దగూడెం తాండ గ్రామపంచాయతీ ని సందర్శించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాఘవ, పంచాయతీ కార్యదర్శి రామచంద్రయ్య పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవం



**వెల్దండ :** మండల కేంద్రంలో బొడ్రాయి తృతీయ వార్షికోత్సవాన్ని గ్రామస్తుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల కేంద్రంలో గ్రామ దేవతలకు. బొడ్రాయికి. ప్రత్యేక బోనంతో. డబ్బు వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించి దేవతలకు నీళ్లతో అభిషేకం నిర్వహించారు అనంతరం మహిళలు బొడ్రాయికి నీళ్లు పోసి తమ మొక్కలను చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి. నాయకులు. విజయేందర్ రెడ్డి. తంబాలు కురుమ. అల్వాల్ రెడ్డి. నిరంజన్. వెంకటయ్య గౌడ్. ఎర్ర శ్రీను. పిల్లి దేవేందర్. కృష్ణ ముదిరాజ్. క్రిస్టల్. ప్రభాకర్. జగన్. సత్యం. మల్లేష్. భరత్ గౌడ్. అనిల్. లక్ష్మయ్య. గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హరితహారం లక్ష్యాన్ని పూర్తి చేయాలి

### - డిఆర్డిఓ ఓబులేషు



**అమ్రాబాద్, మేజర్ న్యూస్ :** హరితహారం లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేయాలని డిఆర్డిఓ ఓబులేషు అధికారులకు సూచించారు. మంగళవారం అమ్రాబాద్, పదర మండలాల ఈజీఎస్, పంచాయితీరాజ్ శాఖా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉమ్మడి మండలంలో ఉపాధిహామీ పథకం ద్వారా హరితహారం గంటలకు తీయించాలని, కూలీలకు సకాలంలో కోలే డబ్బులు అందించాలన్నారు. రోడ్డుకు ఇరువైపులా 50 వేల మొక్కలు, గ్రామాల్లో 50 వేల మొక్కల చొప్పున లక్ష మొక్కలు నాటేందుకు సిద్ధం కావాలన్నారు. నర్సరీల్లో అవసరం మేరకు మొక్కలు అందుబాటులో ఉన్నాయని సూచించారు. రైతులు తమ పంట పొలాల్లో ఈత వనం సాగుకు కృషి చేయాలని, గెట్ల వెంట ఈత నాటాలని, పండ్ల తోటల పెంపకం సాగుకు ఎంపీడీఓ లను సంప్రదించాలని అన్నారు. సకాలంలో విద్యార్థులకు దుస్తులు అందించాలని మహిళా సంఘాల ప్రతినిధులకు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిడి శ్రీనివాస్, అమ్రాబాద్, పదర ఎంపిడిఓ లు రామ్మోహన్, మధు సుధన్ గౌడ్, ఎపిఓలు, పంచాయితీ సెక్రటరీ లు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బడి బయటి పిల్లల్ని బడిలో చేర్పించండి



**వడ్డేపల్లి, మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం వడ్డేపల్లి మున్సిపల్ కమిషనర్ లక్ష్మిరెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ. బడి బయటి పిల్లల్ని గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు మెప్మా సిబ్బంది వార్డులలో ఉన్న పిల్లల్ని వివరాలను సేకరించి వారిని బడిలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కరుణసూరి మాట్లాడుతూ ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య ఉంటుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు ఎం పీ పీ ఎస్ వడ్డేపల్లి హెడ్ మాస్టర్లు అంగన్వాడీ టీచర్లు మిస్మా సిబ్బంది పాల్గొన్నారు.

# 20న జాతీయ నులిపురుగుల దినోత్సవం

### - జిల్లా కలెక్టర్ జి రవి నాయక్



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** ఈనెల 20 న జాతీయ నులిపురుగుల దినోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ తెలిపారు. మంగళ వారం వెబెక్స్ సమావేశం ద్వారా జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ వివిధ అంశాలను సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 20 న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల దినోత్సవం కార్యక్రమం లో జిల్లాలో ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఆల్బెండజోలు మాత్రను వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 2,45,789 మంది పిల్లలకి ఈ మాత్రలు వేయవలసి ఉంటుందని, ఒకటి నుండి రెండు సంవత్సరాల వరకు సగం మాత్ర వేస్తారని. ఈ వయసు గ్రూపు ఉన్న అంగన్వాడి సెంటర్లు ప్రైమరీ స్కూల్స్ , హై స్కూల్స్ కాలేజీలో లలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉన్న అన్ని విద్యాసంస్థల్లో ఈ మాత్రలు ఉచితంగా వేస్తారని తెలిపారు ఈ మాత్రలు వేసుకోవడం వల్ల పిల్లల్లో ఉన్న నులిపురుగులు చనిపోతాయని. దీనివల్ల రక్తహీనత పోషకాహార లోపం నివారించబడి పిల్లలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా చురుకుగా ఉండి విద్యను అభ్యసించడం గానీ ఆడుకోవడం, పని చేస్తారని ఆయన తెలిపారు..కావున జిల్లాలో ఉన్న అందరి పిల్లలకు ఈ మాత్రలు వేయవలసిందిగా కోరడం జరిగింది.ముఖ్యంగా జిల్లా సంక్షేమ శాఖ, విద్యాశాఖ, కళాశాల వాళ్లు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనవలసిందిగా సూచించారు. వేసవికాలం ముగిసి వర్షాలు కురుస్తున్నందున, నీరు నిల్వ ఉంటుందని, ఈ నిల్వ నీటిలో దోమలు పెరిగి మలేరియా గానీ ఫైలేరియా గానీ చికెన్ గున్యా గాని డెంగు గాని వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని, ప్రజలందరూ తాము వాడిన కూలర్ల లోని నీటిని అదేవిధంగా పాత సామాన్లు టెంకాయ చిప్పలు, పాత ప్లాస్టిక్ డబ్బాలో ఉన్న నీటిని కూడా తొలగించుకుంటే దోమల ద్వారా వచ్చే వ్యాధులను కూడా అరికట్టవచ్చు అని తెలిపారు. అదే విధంగా సి.ఎం.ప్రజావాణి ద్వారా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు,ఈ ఆఫీసు ద్వారా పెండింగ్ ఫైళ్ళ ను సంబంధిత అధికారులు వేగవంతం గా పరిష్కారం చేయాలని అన్నారు. యాసంగి ధాన్యం కొనుగోళ్ళ పై సమీక్షించారు.ధాన్యం మిగిలి ఉంటే వెంటనే సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలు ప్రారంభం రోజున పాఠశాల విద్యార్థులకు ఒక జత యూనిఫాం,నోట్ పుస్తకాలు,పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలని,ప్రజా ప్రతినిధులను భాగస్వాములు చేయాలని సూచించారు.ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు తదితరులు ఉన్నారు.

## కరాటేతో ఆత్మవిశ్వాసం పెంపు - జిల్లా జైలు సూపరింటెండెంట్ ఎ.వెంకటేశం



**మహబూబ్నగర్ మేజర్‌న్యూస్:** విద్యార్థులకు కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని జిల్లా జైలు సూపరింటెండెంట్ ఎ.వెంకటేశం అన్నారు. జిల్లా కేంద్రంలోని అల్ నూర్ స్కూల్ ఆవరణలో మంగళవారం కింగ్ షోటో కాన్ కరాటేడూ ఇండియా ఫౌండర్ జహంగీర్ పాష ఖాద్రీ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా జైలు సూపరింటెండెంట్ వెంకటేశం మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం కరాటే మార్షల్ ఆర్ట్స్ ప్రాక్టీస్ చేయాలన్నారు. క్రీడల్లో పాల్గొనే సర్టిఫికెట్లతో ఉన్నత చదువులతోపాటు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. గత 26 ఏళ్ల నుంచి వేసవిలో ఉచితంగా యోగా, కిక్ బాక్సింగ్, జూడో తదితర అంశాల్లో శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్న జహంగీర్ పాషా ఖాద్రీని అభినందించారు. విద్యార్థులు కరాటేలో బ్లాక్ బెల్టు వరకు ఎదగాలన్నారు. విద్యార్థులు కరాటే, బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో ఎస్. అజయ్ కుమార్ బ్లాక్ బెల్టు అందుకున్నట్లు కింగ్ షోటోకాన్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ తెలిపారు. అదేవిధంగా సోఫియాన్, సాయి ప్రణీత్, మెహ్వాష్ మనాల్, షాయిస్త మరియమ్, సాబేర్ పాషా బ్రౌన్, బెల్టు, మహ్మద్ తౌహిద్, హుమేరా బేగం, అమాన్ అలీ, ఆనయ ఫాతిన్ పర్పుల్ బెల్టు, చాంద్ పాష, ఆయేషా బేగం, హఫ్సాబేగం బ్లూబెల్టు, రుఖీయ తమీన్, ఆఫియా ఫాతిమా, జార ఖానం, జువేరియ ఫాతిమా, అజ్మత్ పాతిమా, ముబీనాబేగం, ఎండి, ఆదీబ్ అలీ, నిఖిల్, సాత్విక్, అర్షద్ ఖాన్, ఎండి. ఖాజ అజీజ్ అహ్మద్, అబ్దుల్ రబీబ్, సయ్యద్ ఖాజ నబీల్, ఎల్లో, ఆరెంజ్ బెల్టులు సాధించినట్లు తెలిపారు. బ్లాక్ బెల్ట్ సాధించిన అజయ్ కుమార్ కు బెల్టు, సర్టిఫికెట్ అందజేశారు అదేవిధంగా గత ఏడాది డిసెంబర్లో ముంబాయిలో జరిగిన అంతర్జాతీయ కరాటే మార్షల్అర్ట్స్ పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాలు సాధించిన అల్ నూర్ స్కూల్ విద్యార్థులు మారియబేగం, సాబేర్ పాషాను ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో అల్ నూర్ స్కూల్ ప్రిన్సిపాల్ నాజియసుల్తానా, కరస్పాండెంట్ మహ్మద్ అబ్దుల్ అహద్ సిద్దిఖీ, డైరెక్టర్ ఖాజాపాష, కింగ్షోటోకాన్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ, వైస్ చైర్మన్ చెన్న వీరయ్య, ప్యాట్రన్ లక్ష్మణ్, డాక్టర్ మీర్ సికందర్ అలీ, మీర్ షోయబ్అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన బొడ్రాయి వార్షికోత్సవ వేడుకలు

### - పద్మన్నపల్లి లో వైభవంగా బోనాల పండుగ





**లింగాల,మేజర్ న్యూస్:** తెలంగాణ సంస్కృతికి సాంప్రదాయాలకు ప్రతీక అయినా బోనాల పండుగను మంగళవారం పద్మన్నపల్లి గ్రామం లో ఘనంగా జరుపుకు న్నారు. బొడ్రాయిని ప్రతిష్టించి ఏడాది గడవడంతో మూడు రోజుల పాటు జరిగిన వార్షికోత్సవ వేడుకలు మంగళవారం బోనాల సంబరాలతో ఘనంగా ముగిసాయి. శక్తి పూజారి బైండ్ల గిరి ఆధ్వర్యంలో పదిమంది శక్తి పూజారుల బృందం బొడ్రాయి, పోచమ్మ, కోట మైసమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బంధుమిత్రులు తరలిరావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. బోనాల పండుగ భాగంగా అందంగా అలంకరించిన బోనం కుండలను తలపై ధరించిన మహిళలు, యువతులు ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి చేరుకుని నైవేద్యం సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు.జమటిక నాదులు, డప్పు చప్పుల మధ్య పోతురాజుల విన్యాసాల నడుమ శక్తి పూజారి బైండ్ల గిరి ఆధ్వర్యంలో బృందం సాంప్రదాయ ఆటపాట అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవి సేవ్య నాయక్, నాయకులు రాజు ,వెంకటయ్య, శ్రీనివాసులు ,గద్దర్ ,శంకర్ , హాథిరామ్, సలేశ్వరం పాల్గొన్నారు.

## ఎడ్సెట్ స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన నవీన్ కుమార్



**బిజినపల్లి మేజర్‌న్యూస్:** బీఈడీలో ప్రవేశం పొందేందుకు నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఎడ్ సెట్ లో మలిశెట్టి నవీన్ కుమార్ స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధిం చాడు. మంగళవారం విడుదలైన ఫలితాల్లో మండలంలోని అల్లీపూర్ గ్రామానికి చెందిన నవీన్ కుమార్ కు రాష్ట్రంలో మొదటి ర్యాంక్ రావడంతో తల్లిదండ్రులు మలిశెట్టి వెంకటస్వామి, విజయమ్మల సంతోషం వ్యక్తం చేశారు. చిన్నప్పటి నుంచి చదువుల్లో చురుకుగ్గా ఉన్న నవీన్ కుమార్ ఒకటవ తరగతి నుంచి 10వ తరగతి వరకు బిజినేపల్లిలోని సరస్వతి విద్యా నికేతన్లో చదువగా, ఇంటర్ వనపర్తి జిల్లా కొత్తకోటలోని కొత్తకోట పబ్లిక్ స్కూల్లో పూర్తి చేశాడు. ఎమ్సెట్ ఉత్తమ ర్యాంక్ సాధించి భువనగిరి జిల్లా ఘటికేసర్ లోని తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేసి ఎడ్సెట్ రాశాడు. ఎడ్సెట్ ఫలితాల్లో స్టేట్ మొదటి ర్యాంక్ సాధించి గ్రామంలోని యువతకు ఆదర్శంగా నిలిచిన నవీన కుమార్ను అల్లీపూర్ గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ వెంకటస్వామి, మాజీ సర్పంచ్ మల్లికార్జున్ల అభినందించారు.

## మొదటి విడత పూర్తికాని ఈవిఎంల తరలింపు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గద్వాల, అలంపూర్ సెగ్మెంట్లకు సంబంధించిన సి - కేటగిరి, ఫస్ట్ లెవెల్ చెకింగ్ కాని సి.యు.లు, బి.యు.లు, వివి ప్యాట్లను వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో భద్రంగా ఈ.సి.ఐ.ఎల్ ,ఈ.ఎస్.ఎం.డి హైదరాబాద్ కు మంగళవారం తరలించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) అపూర్వ చౌహాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సి - సెక్షన్ సూపరింటెండెంట్ నరేష్, ఎన్నికల సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగ తగిలి బాలుడి మృతి

### - ఎద్దులు పొట్లాడుతూ విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో ఈ ఘటన





**మానవపాడు మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల కేంద్రంలో విషాదం చోటుచేసుకుంది. కళ్ళముందు ఆడుకుంటూ కనిపించిన ఓ బాలుడుని విద్యుత్ షాక్ తగిలి ప్రాణాలు పోయిన సంఘటన మంగళవారం మధ్యాహ్నం సమయంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే..మానవపాడు మండల కేంద్రానికి చెందిన జగ్గుల శ్రీనివాసులు, మద్దమ్మలకు ఇద్దరు కూతుర్లు, కుమారుడు వీరేశ్ (7)ఉన్నారు. రోజు మాదిరిగానే వీరేష్ ఇంటి ముందర ఆడుకుంటూ ఉన్నాడు. తాను ఆడుకుంటున్న ఇంటికి సమీపంలోనే రోడ్డుపై అటుగా వెళుతున్న ఎద్దులు బండి, రోడ్డు పక్కనే కట్టిన మరో ఎద్దు పొట్లాట హెూరా హెూరీగా సాగింది. ఆ క్రమంలో విద్యుత్ స్తంభాన్ని ఆ ఎద్దులు ఢీకొనడంతో స్తంభానికి ఉన్న విద్యుత్ ఎల్టీ సర్వీస్ తీగ రోడ్డుపై పడిపోయింది. విద్యుత్ ఎల్టీ సర్వీస్ తీగ రోడ్డుపై పడిపోయిన విషయం తెలియక పోవడం... ఆటలో నిమగ్నమైన వీరేశ్ కు విద్యుత్ షోక్ తగలడంతో అక్కడికక్కడే బలంగా పడిపోయాడు. స్థానిక ఆసుపత్రికి హుటాహుటిన తరలించారు. చికిత్స అందేలోపే ఆ బాలుడు మృతిచెందాడు. ఈఘటనతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. ఆడుకుంటున్న ఆ చిన్నారిని మృత్యువు ఈ విధంగా కభలించడం, కుటుంబ సభ్యుల రోదన అందర్నీ కంటతడి పెట్టించింది.

## బస్సు, బైక్ ఢీ యువకుడికి తీవ్ర గాయాలు

**బిజినపల్లి మేజర్ న్యూస్:** అదుపుతప్పి ఆర్టీసీ బస్సు, బైక్ ఢీకొన్న ఘటనలో బైక్పై వెళ్తున్న అంజనేయులు గౌడ్ (24) అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. మం గళవారం స్థానికులు తెలిపిన వివరాల మేరకు మం డలంలోని మంగనూర్ గ్రామంలోని కొత్త బస్టాండ్ సమీ పంలో నాగర్ కర్నూల్ వైపు నుంచి మహబూబ్ నగర్ వైపు వెళ్తున్న బస్సును అదే గ్రామానికి చెందిన అం జనేయులు మహబూబ్ నగర్ వైపు నుంచి గ్రామానికి. వస్తుండగా బస్సు ఢీకొట్టింది. గమనించిన గ్రామస్తులు వెంటనే 108కు సమాచారం ఇవ్వడంతో నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.

## మొసలి కలకలం



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పోస్టాఫీసు ఆవరణలో మంగళవారం మొసలి కలకలం రేపింది. కాంపౌండ్ వాల్ అంచునా మొసలి స్థానికులకు కనిపించడంతో భయాందోళనలకు గురయ్యి పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి పోలీసులు కానిస్టేబుల్ భరత్ గౌడ్,ఏఎస్సై సురేందర్ చేరుకుని స్థానికుల సహాయంతో మొసలిని వలతో బందించి నదిలో వదిలేయడం జరిగిందని ఏఎస్సై తెలిపారు. కృష్ణ నదిలో స్వల్పంగా వరద నీరు వచ్చి చేరడంతో పోస్టు ఆఫీసు వెనుక భాగం నుంచి వచ్చి ఉంటుందని ఆయన అన్నారు. కానున నదీ తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్సై సూచించారు.

# సమీష్టి కృషితోనే మహబూబ్‌నగర్ అభివృద్ధి

### - సమీక్ష సమావేశంలో కలెక్టర్, ఎమ్మెల్యే పిలుపు - ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు : కలెక్టర్

### - తాగునీటి ఎద్దడి లేకుండా చూడండి : ఎమ్మెల్యే







**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** వివిధ శాఖల అధికారులు సమీష్టి కృషి జరిపితేనే మహబూబ్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని అధికారులు, ప్రజా ప్రతినిధులు ఒక టీం వర్క్‌గా పనిచేసి లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ రవి నాయక్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు క్షేత్రస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా జిల్లా అధికార యంత్రాంగం తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కోరారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో మహబూబ్‌నగర్ నియోజక వర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాల అమలు సమీక్ష జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్,శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి తో కలిసి శాఖల వారీగా సమీక్ష ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరం లో మహబూబ్ నగర్ నియోజకవర్గ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి తో కలిసి మహబూబ్ నగర్ నియోజకవర్గం లో వివిధ శాఖలు ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అమలు ప్రగతి ని వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. మహబూబ్ నగర్ నియోజక వర్గం లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా చేపట్టిన పాఠశాలల్లో రిపేర్,మౌలిక వసతులు పనులు ప్రగతి,పాఠశాల విద్యార్థులకు యూనిఫాం, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాల పంపిణీ,త్రాగు నీరు సరఫరా, మిషన్ భగీరథ నీటి సరఫరా, మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులు, గృహ నిర్మాణం, పంచాయతీ రాజ్, అర్ & బి,నేషనల్ హైవే ఎస్.సి.,ఎస్.టి.,బి.సి.సంక్షేమం, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో శాఖల వారీగా చేపట్టిన పనులను సుధీర్ఘంగా సమీక్షించి సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి,సంక్షేమ పనుల పై అధికారులు దృష్టి సారించాలని,ప్రజా సంక్షేమంకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు,అధికారులు కలిసి ఒక టీమ్ లాగా పని చేయాలని,ర మహబూబ్ నగర్ నియోజకవర్గంను, జిల్లాను అభివృద్ధి చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిందని, ప్రజల ఆకాంక్షల కనుగుణంగా అధికారులు బాధ్యత గా పని చేయాలని అన్నారు.ఏమైనా సమస్యలు వుంటే జిల్లా కలెక్టర్ దృష్టికి, తన దృష్టికి తీసుకు రావాలని అన్నారు. కొత్త ప్రభుత్వానికి వెన్నెముకగా నిలిచి జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని అన్నారు.జిల్లాలో పని చేస్తున్న అధికారులు ప్రజా సంక్షేమం దుస్థ్యా మానవీయ కోణం లో ఆలోచించి ప్రజలకు సేవలు అందించాలని,జిల్లా లో పని చేసిన కాలంలో బాగా పని చేసి తీపి గుర్తులు,మంచి జ్ఞాపకాలు తో వెళ్లాలని అన్నారు.వెనుక బడిన జిల్లా ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయవలసిన బాధ్యత ఉందని ఛాలెంజ్‌గా తీసుకొని పని చెయ్యాలని అన్నారు. ప్రభుత్వ భూములు, ఇరిగేషన్ స్థలు లు అన్యాక్రాంతం కాకుండా రక్షించ వలసిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు.గతం లో అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ స్థలాలను రికవరీ చేయాలని అన్నారు. జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ల ద్వారా చేపట్టిన పనుల గురించి వివరించారు.జిల్లాలో మొదటి దశ లో 490 పాఠశాలల్లో పనులు చేపట్టి నట్లు, మండల ప్రత్యేక అధికారులు,గ్రామ మహిళా సంఘాల విఓల తో, విద్య, ఇంజనీరింగ్ శాఖల అధికారులు సమన్వయం తో పనులు జిల్లాలో 70 శాతం పూర్తి చేసినట్లు వివరించారు. జిల్లా విద్యా శాఖ అధికారి రవీందర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా త్రాగు నీటి సౌకర్యం,విద్యుదీకరణ,టాయి లెట్ లు వాడుక లో తీసుకురావటం,మరమ్మత్తు పనులు, విద్యార్థినీలకు టాయిలెట్‌ల నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందని వివరించారు.రెండవ దశ లో 152 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా పనులు చేపట్టినట్లు తెలిపారు. మొదటి, రెండవ దశ లో 642 పాఠశాలల ద్వారా మౌలిక వసతులు, రిపేర్ లు, పెయింటింగ్, డ్యూయల్ డెస్కులు, గ్రీన్ చాక్ బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పాఠశాలలు ప్రారంభం రోజున ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసి ఒక జత యూనిఫాం, నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే దుస్తులు మహిళా సంఘాల ద్వారా కుట్టించి 95 శాతం పూర్తి చేసి ఆయా పాఠశాలలకు విద్యార్థులకు పంపిణీ నిమిత్తం అంద చేసినట్లు తెలిపారు. జిల్లా విద్యా శాఖ అధికారి జిల్లాలో,మహబూబ్ నగర్ నియోజకవర్గం లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన పనుల ప్రగతి వివరించారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో గత సంవత్సరం తో పోల్చితే మహబూబ్ నగర్ నియోజకవర్గం లో 21 శాతం,జిల్లాలో 18 శాతం ఫలితాలు పెరిగినట్లు వెల్లడించారు. మిషన్ భగీరథ ద్వారా మంచి నీటి సరఫరా,త్రాగు నీటి సరఫరా పై సమీక్షించారు. శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ వేసవి లో త్రాగు నీటి సరఫరా లో అధికారులు నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకున్నారని అన్నారు. అధికారులు పేపర్ పై ఉన్న లెక్కలకు క్షేత్ర స్థాయి లో పరిస్థితి భిన్నంగా ఉందని అన్నారు. గ్రామాల్లో నీటి ఎద్దడి ప్రాంతాలు ఉన్నాయని,ప్రెషర్ సరిగా రాక పోవడం జరుగుతుందని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా మహబూబ్ నగర్ నియోజక వర్గం లో 23146 గృహాలకు నల్లా కనెక్షన్ లు ఇచ్చినట్లు అధికారులు వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అప్పుడున్న డిమాండు మేరకు నల్లా కనెక్షన్ లు ఏర్పాటు చేసినట్లు,ఎత్తైన ప్రాంతాల్లో,కొత్త గా డెవలప్ అయిన కాలనీ లో త్రాగు నీటి సరఫరా లో ఇబ్బందులు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ననుసరించి జిల్లాలో సోమవారం నుండి మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరా పై సర్వే ప్రారంభించి నట్లు,మిషన్ భగీరథ అధికారులు కాకుండా పంచాయతీ కార్యదర్శులు, అంగన్ వాడి ద్వారా సర్వే నిరభిస్తున్నట్లు తెలిపారు. 10 రోజుల పాటు సర్వే లో ఎన్ని గృహాలు ఉన్నాయి,ఎన్ని గృహాలకు నల్లా కనెక్షన్ లు ఇచ్చారు,నల్లా కనెక్షన్ ఇచ్చిన చోట త్రాగు నీరు సక్రమంగా సరఫరా అవుతోందా పరిశీలించి ప్రభుత్వానికి రిపోర్ట్ అంద చేయనున్నట్లు తెలిపారు. శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా అక్రమంగా త్రాగు నీటి తరలిస్తున్నట్లు పిర్యాదులు వస్తున్నాయని,రామిరెడ్డి గూడెం వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ నుండి పరిశ్రమలకు అనధికారంగా నీటిని వాడుతున్నట్లు,అధికారులు వెంటనే తనిఖీ లు నిర్వహించి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీ లో త్రాగు నీటి సరఫరా గురించి పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ వివరించారు.పట్టణ ప్రజలకు 40 %ఎశ్రీఎ% కి గాను మిషన్ భగీరథ ద్వారా,పవర్ బోర్ ల ద్వారా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. పట్టణం భవిష్యత్ విస్తరణ దృష్టి లో నుంచు కొని,రాష్ట్ర ముఖ్యమంత్రి శంషాబాద్ నుండి కర్నూల్ వరకు ఇండస్ట్రియల్ కారిడార్ గా రూపొందించే అవకాశం వుంచని,మహబూబ్ నగర్ పట్టణ విస్తరణ దృష్టి లో నుంచుకొని 2050 సంవత్సరం వరకు అవసరము తీరేలా డి.పి.అర్ తయారు చేయాలని సూచించారు. ఎర్ర గుంట చెరువు డ్రెయినేజీ వాటర్ కలిసి మురుగు నీరు,దుర్వాసన వస్తున్నందున కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణం లో ఉన్న డంప్ యార్డ్ ను తరలించేందుకు అనువైన స్థలం గుర్తించాలని అధికారులకు సూచించారు. మెప్మా ద్వారా వీధి వ్యాపారులకు బ్యాంక్ రుణం పంపిణీ గురించి సమీక్షించారు. మొదటి దశలో రుణం మంజూరు చేసిన వారు రుణం చెల్లించేలా వారికి అవగాహన కలిగించి రెండవ విడత రుణం మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ మెప్మా పి.డి. ని ఆదేశించారు. పట్టణం లో సేకరించిన చెత్త నుండి ఎరువు తయారు గురించి తెలుసునన్నారు రాష్ట్రం లో ఉన్న మంచి పద్ధతులను పరిశీలించి చెత్త నుండి ఎరువు తయారీ నూతన పద్ధతులు అవలంబించాలని అన్నారు. డబుల్ బెడ్ ఇండ్ల నిర్మాణం, లబ్ధిదారులకు కేటాయించిన గురించి గృహ నిర్మాణ ఈ ఈ వివరించారు. మహబూబ్ నగర్ నియోజకవర్గం లో అర్బన్ లో 2758,రూరల్ లో 792 మొత్తం 3550 డబుల్ బెడ్ ఇండ్ల కు గాను 2993 పూర్తి చేసినట్లు,346 ప్రగతి లో నున్నట్లు, తెలిపారు. మహబూబ్ నగర్ పట్టణం లో 2758,రూరల్ లో 296,హన్వాడ లో 496 మొత్తం మొత్తం 3550 డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు.మౌలిక వసతుల కల్పన కు ప్రతిపాదనలు గురించి సమీక్షించారు. షెడ్యూల్డ్ కులాల శాఖ,బి.సి.అభివృద్ధి శాఖ,సంక్షేమ శాఖ,పంచాయతీ రాజ్ ,అర్ %డ% బి ద్వారా చేపట్టిన పనులు సమీక్షించారు. ముఖ్యంగా పోస్ట్ మెట్రిక్ కు హాస్టల్ ల వసతి గురించి చర్చించారు. రేషన్ కార్డులు ప్రభుత్వం కొత్తవి మంజూరు చేయనున్నందున గ్రామాల్లో,పట్టణాల్లో రేషన్ షాపు లు డిమాండ్ ఉన్న చోట కొత్త జి.పి.లు ఏర్పడిన చోట రేషన్ షాపుల కు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు,మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## మండల పరిషత్‌లో 15వ ఆర్థిక సంఘం నిధులపై ఆడిట్



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండల పరిషత్ కార్యాలయంలో 2023-2024 ఆర్థిక సంవత్సరానికి గాను మండల పరిషత్ కార్యాలయానికి 15వ ఆర్థిక సంఘం ద్వారా మంజూరైన నిధులపై మంగళవారం ఆడిట్ నిర్వహించారు. సీనియర్ ఆడిటర్ యూసుఫ్ అహ్మద్ కార్యాలయంలో రూ.29 లక్షల నిధులకు సంబంధించిన పలు రికార్డులను, ఎంబీలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ మోహన్ రాజు, జూనియర్ అసిస్టెంట్ అబ్దుల్ వహీద్ లు ఉన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు సిద్ధం : ఏపీఎం జీవరత్నం



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఏకరూప దుస్తులు అన్ని పాఠశాలల్లో చదివే విద్యార్థులు 4700లకు పైగా జతలు విద్యార్థిని విద్యార్థులకు ఏకరూప దుస్తులు సిద్ధం చేశామని మండల ఏపీఎం జీవరత్నం అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలకు ఏకరూప దుస్తులు కుట్టి ఇవ్వాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను అనుసరించి తాము ఈ దుస్తులు సరైన సమయంలో కుట్టి విద్యార్థులకు అందజేసేందుకు సర్వం సిద్ధం చేశామని తెలిపారు.సంబందించిన అధికారులు ఎప్పుడు పంపిణీ చేయాలని సూచించినా పంపిణీ చేసేందుకు సిద్ధం చేసి ఆయా పాఠశాలలకు పంపించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు బాలమణి కోశాధికారి యశోధ సీసీ లు కాంచన రామాంజనేయులు రమాదేవి హరిత కృష్ణ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నేడు ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం

**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** ప్రతి ఏడాది జూన్ 12న ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజలలో అవగాహన తీసుకురావడానికి ఐక్యరాజ్య సమితి, అంతర్జాతీయ కార్మిక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ఐక్యరాజ్యసమితి ప్రత్యేక విభాగమైన అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) 2002లో ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవంను ప్రారంభించింది. బాల కార్మికుల నిర్మూలనకై అన్ని వయస్సుల బాల కార్మికులకు నాణ్యతతో కూడిన ఉచిత విద్యను అందజేయడం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బాలకార్మికులను గర్తించి, వారికి అన్ని వసతులను కల్పించి సంపూర్ణ బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. బాలకార్మిక వ్యవస్థకు అసలు కారణం పేదరికమే. జాతీయ, అంతర్జాతీయ సంస్థలు కూడా సర్వేల ద్వారా తేల్చిన విషయాలివే. తల్లిదండ్రుల పేదరికం పిల్లలకు శాపంగా మారుతోంది. వారు చదువుకోవాల్సిన వయుసులో పనిచేస్తున్నారు. వ్యవసాయంలోనూ, ఇతరత్రా పనుల్లో తల్లిదండ్రులకు సాయంగా వెళ్ళేవారు కొందరైతే, కర్మాగారాల్లో, దుకాణాల్లో, ఇటుక బట్టిల్లో ఇతర పనుల్లోకి వెళ్ళి తల్లిదండ్రులకు ఆర్థిక సాయాన్ని అందించేవారు మరికొందరు. తల్లిదండ్రుల అవగాహనా రాహిత్యంతో చట్టాలు అమలు కావడం లేదనే వాదన కూడా మరో వ్యైపు వినిపిస్తోంది. కొంత మంది తల్లిదండ్రులు పిల్లల తాత్కాలిక సంపాదన ఆశిస్తున్నారు. అలాంటి వారు తాత్కాలిక ప్రయోజనం ఆశించకూడదు. కానీ చదువుకోవాలని పిల్లలను వాళ్ల తల్లిదండ్రులు ప్రోత్సహించిన నాడే బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనవుతుంది. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ఎన్నో చట్టాలున్నాయి. భారత రాజ్యాంగంలోని 24 వ ఆర్టికల్‌తో పాటు, ద ఫ్యాక్టరీస్ యాక్ట్ ఆఫ్ 1948, ద చైల్డ్ లేబర్ యాక్ట్ 1986, ద జువెనల్ జస్టిస్ ఆఫ్ చిల్డ్రన్ యాక్ట్ ఆఫ్ 2000, ద రైట్ ఆఫ్ చిల్డ్రన్ ఆటు ఫ్రీ అండ్ కంపల్సరీ ఎడ్యుకేషన్ యాక్ట్ ఆఫ్ 2009 వంటి చట్టాలెన్నో ఉన్నాయి. బాలకార్మిక వ్యవస్థపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి. ఎదుటి వారికీ అవగాహన కల్పించాలి. సమాజంలో మార్పు తీసుకువచ్చేలా ప్రతి ఒక్కరూ ఎంతో కొంత కృషిచేయాలి. సంస్థలు వారి కార్యకలాపాల్లో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనను ఒక భాగంగా చేయాలి. సమస్య తీవ్రతను తెలియజేసే కార్యక్రమాలు నిర్వహించాలి. ముందుగా మన ఇళ్లల్లో పిల్లలు పనిచేయకుండా చూడాలి. ఉపాధి చూపించే వారికి పిల్లలకు పనులు ఇవ్వొద్దని తెలియజేయాలి. మన చుట్టూ ఉండే చిన్నారులు పాఠశాలలకు వెళ్లేలా చూడాలి. పిల్లలను పనికి పంపేవారికి ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు చూపాలి.

# బడిబాట కార్యక్రమం లో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు

### - శాలువా సత్కార తిరస్కరించడం మంత్రి జూపల్లి - విద్యార్థుల చేరిక తర్వాతే శాలువా సత్కారం



**చిన్నంబావి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో విద్య మరియు సౌకర్యాలను గురించి తల్లిదండ్రులకు విద్యార్థులకు తెలియజేయడంలో ఉపాధ్యాయులు మెరుగ్గా చేయాలని ఆశించిన ఫలితాలు తీసుకురావాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్దమరూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల యందు జయశంకర్ బడిబాట కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశా లలో ఉన్న సౌకర్యాలను విద్యను సకల వసతులు గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు అర్థమయ్యే విధంగా చెప్పాలని అధ్యాపకుల కు అదేవి ధంగా ఎంఈఓ కు తెలియజేశారు ఇంటింటికి పోయి ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులను చేర్పించండి అనే స్థాయికి ప్రభుత్వ పాఠశాల ప్రస్థితి ఏర్పడిందని అదేవిధంగా ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులను చేర్పించడంలో తల్లిదండ్రులు అధిక ఉత్సాహము కనబడుస్తున్నారని ఈ వ్యత్యాసము పది రోజుల్లో ప్రభుత్వ పాఠశాల పై ముగ్గు చూపాలని అధికారులను అధ్యాపకులను ఆదేశించడం జరిగింది. పెదమారుర్ ప్రభుత్వ పాఠశాలలో ఇంకా ఏమైనా డెవలప్మెంట్ సమస్యలు ఉన్న తక్షణమే పరిష్కరించాలని దానికోసం ఉన్నత పాఠశాల కోసం 25 లక్షలు అదే విధంగా ప్రైమరీ స్కూలుకు 15 లక్షలు తక్షణమే మంజూరు చేస్తున్నానని ఇకపై పెద్ద మారూర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రవేట్ స్కూల్ లకు దీటుగా ఈ పాఠశాలను పునరుదించాలని అన్నారూ. విద్యార్థులకు సంబంధించి టేబుల్స్ కుర్చీలు అదేవిధంగా కంప్యూటర్స్ ఎలాంటి వసుతులైన నేను సమకూర్చడానికి సిద్ధంగా ఉన్నాను కానీ విద్యార్థులకు విద్యార్థి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల యందు వసతుల గురించి విద్య గురించి తగిన విధంగా అవగాహన కల్పించి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. పాఠశాల ఉపాధ్యాయులు శాలువా సత్కారాన్ని మంత్రి జూపల్లి అడగగా సున్నితంగా ఈ సత్కారాన్ని తిరస్కరించారు పాఠశాల విద్యార్థుల సంఖ్య పెరిగిన తరువాతే స్వీకరిస్తానని దానికోసం మీరు ప్రయత్నం చేయాలని కోరారు దానికోసం నేనేం చేయటానికి అయినా సిద్ధమేనని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు ఈ కార్యక్రమంలో డిఈఓ గోవిందరాజులు, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ , ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త కళ్యాణ్ రావు, సింగిల్ విండో చైర్మన్ బగ్గరి నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ విద్య సాగర్ రావు, మాజీ సర్పంచులు బీచుపల్లి యాదవ్, రంజిత్ కుమార్, రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ ధర్మ తేజ , రాజ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిని అరికట్టండి మరియు పథకాలను అమలు చేయండి : మొహమ్మద్ అబ్దుల్ ఖాదర్

**మహబూబ్‌నగర్ న్యూస్, మేజర్‌న్యూస్ :** మహబూబ్‌నగర్‌లో మంగళవారం ప్రగతిశీల సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహబూబ్‌నగర్ జిల్లా కార్యాలయంలో ఈరోజు ప్రగతిశీల సమాజ్‌పార్టీ ముఖ్య సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ పౌరుల కోసం ప్రత్యేకించి సీనియర్ సిటిజన్లకు పెన్షన్లు, విద్యా సౌకర్యం మరియు వైద్య ఆరోగ్యశ్రీ పథకాలు వంటి పథకాలలో అవినీతికి పాల్పడిందని సమావేశంలో పార్టీ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేశారు. సభకు అధ్యక్షత వహించిన ప్రగతిశీల సమాజ్‌పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ ఈ పథకాల లబ్ది పొందేందుకు నిరుపేదలు రోజూ సంబంధిత కార్యాలయాలకు పెద్దఎత్తున వస్తుంటారని, అయితే అవినీతి కారణంగా స్తంభం నుంచి పోస్టుకు పరుగులు తీశారని, నిరాశకు గురవుతున్నారని అన్నారు. తిరిగి ఖాళీ చేతికి, వీటన్నింటిపై ఇప్పటికే హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి కార్యాలయంలో ఫిర్యాదు చేశామని అందుకే ప్రభుత్వ పథకాల్లో అవినీతికి పాల్పడుతున్న అధికారులు అవినీతిని అరికట్టాలని, పథకాలను అమలు చేసి లబ్దిపొందాలని హెచ్చరిస్తున్నామని ఖాదర్ తెలిపారు. అసలైన లబ్దిదారులు, లేకుంటే రాష్ట్ర జిల్లా హెడ్‌క్వార్టర్స్ వద్ద నిరసనలు చేస్తాం. రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ ఖాదర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రగతిశీల సమాజ్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ప్రజలకు సమస్యలు ఎదురైతే బాధ్యులైన అధికారులకు, రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవిస్తాం. ప్రజావాణిలో ప్రజా సమస్యలపై తక్షణ పరిష్కారం కోసం పోలీసు శాఖా కూడా స్పందన ఉంది. సమావేశంలో మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అహ్మద్ ఖాన్, కో-ఆర్డినేటర్ అనిల్ కుమార్, ఫయాజ్ అహ్మద్, మహేశ్ ముత్తు, శివశంకర్, రుద్రప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామ దేవతల దేవర్ల పండుగ వేడుకలు : పరుశరాముని ఊరేగింపు







**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని మంగళవారం నాడు స్థానిక అంబేద్కర్ నగర్ ఎస్సీ కాలనీలో గోపి వారి దేవర్లు. సందర్భంగా మొదటగా. నరసింహ స్వామివారి గుడి లో. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దీప నైవేద్యాన్ని సమర్పించారు అనంతరం గోపి వారి దేవర్ల. ఎల్లమ్మ హీర నాగమ్మ గ్రామ దేవతల అమ్మవారి వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి గ్రామ దేవతల అమ్మవారి రూపంలో మట్టి కుండలు తయారుచేసి ఆడపడుచులు మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీపి నైవేద్యాలను సమర్పించి. బైండ్ల భజన వాళ్ళు డప్పు అమ్మవారి కథలు చప్పులతో. మహిళలు శిగాలు నిండారు. గ్రామ దేవతల కథలు చెప్పారు. అనంతరం మహిళలు పెద్దలు గ్రామ ప్రజలు. పిల్లా పాపాలని సల్లంగా దీవించి చూడమ్మా అంటూ గ్రామ దేవతల ఆవరణలో పసుపు బండారు చల్లుకొని వేడుకలు జరుపుకున్నారు.. అదేవిధంగా మరియు అనంతరం దేవర్ల కార్యక్రమంలో భాగంగా పరశురాముని. ఊరేగింపు కార్యక్రమంలో. గ్రామ దేవతల అమ్మవారి ఆలయం నుండి బొడ్రాయి వరకు పరశురాముని తరుముతో తీపి నైవేద్యాలను తీసుకువెళ్లి ఘనంగా కాలనీలో ఊరేగుతూ వేడుకలు జరుపుకున్నారు.

# చౌదర్పల్లి లో ఘనంగా బొడ్రాయి పండుగ వేడుకలు




**దేవరకద్ర మేజర్‌న్యూస్:** దేవరకద్ర మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో అనవయతిగా వస్తున్నటువంటి బొడ్రాయి పండుగ వేడుకల సందర్భంగా. గ్రామంలోని పెద్దలు మహిళలు. తమ ఇంటి నుండి మట్టి కుండలో తీపినావేద్యాలను వండుకొని.. గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి బొడ్రాయి వరకు తీసుకువచ్చి పిల్లాపాపలను సల్లంగా దీవించు అమ్మ అంటూ ప్రదక్షిణలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలు ఎంపీటీసీ. గ్రామ ప్రజలు మహిళలు చిన్నారులు ప్రతి ఒక్కరు పాల్గొన్నారు. అనంతరం సమర్పించినటువంటి మట్టి కుండలో తీపి నైవేద్యాన్ని. తమ కుండలో మహిళలు ఇళ్ళకు తీసుకువెళ్లరు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు మహిళలు యువకులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## జూరాల ప్రాజెక్టుకు స్వల్ప వరద ప్రవాహం



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు స్వల్ప వరద ప్రారంభమైంది. ఎగువన కురుస్తున్న వర్షాలతో కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్ ల నుంచి నీటి ప్రవాహం కొనసాగుతోంది. ప్రస్తుతం ఇన్ ఫ్లో 7,211 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 139 క్యూసెక్కులుగా ఉంది. జలాశయం పూర్తి నీటి సామర్థ్యం 9.66 టీఎంసీలు కాగా ప్రస్తుతం దాదాపు 5 టీఎంసీల మేర ఉంది. ఉమ్మడి పాలమూరు జిల్లాకు సాగు, త్రాగు నీటి అవసరాలకు వరప్రదాయంగా మారిన ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. గత కొన్ని రోజులుగా జూరాల ప్రాజెక్టు ఎగువన తెలంగాణ, కర్ణాటక పరిసర ప్రాంతాలలో వర్షాలు కురుస్తుండటంతో జూరాలకు వరద ప్రవాహం మొదలైంది. 3,806 క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదైంది. ఈ సీజన్ లో వర్షాలు కురుస్తుండటంతో కృష్ణానదికి స్వల్పంగా వరద మొదలైంది. ఈ సీజన్‌లో వరద ప్రవాహం క్రమంగా పెరగడంతో 3,806 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతోంది. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 మీటర్లు కాగా.. ప్రస్తుతం 315.840 మీటర్లు, 4.936 టీఎంసీల నీరు నిల్వ ఉండగా ఎగువ ప్రాంతం నుంచి 3,806 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నల్ల నీళ్లు అందించాలి: ఎంపీడీవో వెంకట్రాములు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నల్ల నీళ్లు అందించాలని ఎంపీడీవో వెంకట్రాములు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మార్చాల గ్రామంలో మిషన్ భగీరథ నల్లాల సప్లై ఆన్లైన్ లో నమోదు ప్రక్రియను పర్యవేక్షించారు, ఈ సందర్భంగా ఎంపిటివో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ నల్లాల ఆన్లైన్ నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శిలకు సూచించారు, ప్రతి ఇంటికి తప్పనిసరిగా వాటర్ సప్లై అందేలా చూడాలని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలు రైతులు పాటించాలి

### - జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి



**వనపర్తి రూరల్, మేజర్‌న్యూస్:** శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలు రైతులు పాటించాలని జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని నాగవరం గ్రామంలోని రైతు వేదిక నందు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తలచే రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీచైర్మన్ లోకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఎరువులు, పురుగుమందులు సూచించిన మోతాదులోనే వాడాలని అధిక మొత్తంలో వాడటం వలన పురుగు మందుల అవశేషాలు ఉండటంవల్ల ఎగుమతి చేసుకోలేకపోతున్నామని తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలు రైతులు తప్పకుండా పాటిస్తే అధిక దిగుబడి పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సురేష్, మండల వ్యవసాయ అధికారి కురుమయ్య, ఉద్యాన అధికారి శ్రీకాంత్, ఏఈవోలు సునీల్, కవిత, సూర్య తేజ, సురేష్, వంశీ మండలంలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారస్తులు భీమా సౌకర్యం ఖచ్చితంగా కలిగి ఉండాలి

### - మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి





**వనపర్తి టౌన్ , మేజర్ న్యూస్ :** చిరు వ్యాపారస్తులు భీమా సౌకర్యం ఖచ్చితంగా కలిగి ఉండాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. గత వారం రోజుల క్రితం జిల్లా మాతా శిశు సంరక్షణ ఆసుపత్రి ముందు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకురాలు కొమ్ము లక్ష్మి చిరువ్యాపారం కోసం ఏర్పాటు చేసుకున్న దుకాణం అగ్ని ప్రమాదంలో కాలి బూడిదైంది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మంగళవారం ఘటనా స్థలానికి చేరుకుని కొమ్ము లక్ష్మి కి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన మాట్లాడుతూ పట్టణములో చిరువ్యాపారస్తులు ఖచ్చితంగా భీమసౌకర్యం కలిగి వుండాలని సూచించారు. మాజీ మంత్రి వెంట గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, రమేష్ గౌడ్, విజయ్ కుమార్, నందిమల్ల అశోక్, తిరుమల్, గంధం పరంజ్యోతి, నీలస్వామి, సూర్యవంశం గిరి, మురళీ సాగర్, స్టార్ రహీమ్, ఎం.బాలరాజు నాయకులు పాల్గొన్నారు.

## పదోన్నతులకై సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి - డీఈఓ గోవిందరాజులు



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూలు జిల్లాలో పనిచేస్తున్న భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పదోన్నతులకై సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ బుధవారంతో పూర్తయిందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎం గోవిందరాజులు తెలిపారు. మంగళవారం నాగర్ కర్నూల్ డిఇఓ కార్యాలయంలో పీటీలు, పండితుల విద్యా అర్హతల ధ్రువపత్రాల వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహించారు. నాగర్ కర్నూలు జిల్లాలో పనిచేస్తున్న 154 తెలుగు పండితులు,129 హిందీ పండితులు, 62 వ్యాయామ ఉపాధ్యాయులు, ముగ్గురు ఉర్దూ ఉపాధ్యాయులు తమ స్కూల్ అసిస్టెంట్ పదోన్నతికై తమ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేసుకున్నట్లు డిఇఓ తెలిపారు. జిల్లాలో ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసినందుకు ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వెరిఫికేషన్ ప్రక్రియలో నోడల్ అధికారి కురుమయ్య,ఎసి రాజశేఖర్ రావు, సెక్టోరియల్ అధికారులు బరపటి వెంకటయ్య, షర్ఫుద్దీన్, నూరుద్దీన్, ఎస్జీఎఫ్ కార్యదర్శి పాండు, జిహెచ్ఎం తిరుపతయ్య, రాష్ట్రీయ పండిత పరిషత్ ఉపాధ్యాయ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ లు పాల్గొన్నారు.

## ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలి

### -ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూ బ్ నగర్, మేజర్ న్యూస్:** వర్షాకాలంలో ప్రజలకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. మంగళవారం పెద్ద చెరువు పరిసర ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. అంతకుముందు పెద్ద చెరువు నుంచి విడుదల అయ్యి దిగువకు వెళ్ళే నీటి కోసం నిర్మాణం చేస్తున్న కెనాల్ పనులను మున్సిపల్ చైర్మన్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ విజయ భాస్కర్ రెడ్డి , మహబూబ్ నగర్ మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. రానున్నది వర్షాకాలం కాబట్టి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఆయన పెద్ద చెరువును పరిశీలించి, మాట్లాడుతూ గతంలో ఎంతో విశాలంగా ఉన్న పెద్ద చెరువు చుట్టూ కొందరు ఆక్రమించి భవనాలు నిర్మించుకున్నారని వారికి మున్సిపల్ నుంచి నోటీసులు జారీ చేయాలని ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ కి ఆదేశాలు జారీ చేశారు. చైతన్య పాఠశాల ప్రక్కన పెద్ద చెరువు కు ఆనుకొని కొందరు వ్యక్తులు భూ ఆక్రమణ చేస్తూ కనిపించారు వెంటనే ఎమ్మెల్యే అక్కడి వ్యక్తులను ప్రశ్నించగా సదరు వ్యక్తులు సరియైన సమాధానం ఇవ్వలేదు. సదరు వ్యక్తి ట్రాక్టర్ జెసిబి తీసుకొని అక్కడ నుంచి పంపించారు. ప్రభుత్వ భూములు ఆక్రమించుకొన్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కమీషనర్ కి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కమీషనర్ మహేశ్వర్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ విజయ భాస్కర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, బెజ్జుగం రాఘవేంధర్ తదితరులు పాల్గొన్నారు.

## రాఘవేంద్ర హాస్పిటల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారులు



**గద్వాల ప్రతి నిధి, మేజర్ న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వైద్యాధి కారి డాక్టర్. ఎస్. శశికళ మరి యు ఉప - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యా ధికారి డాక్టర్. ఎస్.కె .సిద్ధప్ప రాఘవేంద్ర మదర్ అండ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ ని గద్వాల ను ఆకస్మికంగా తనిఖీ చేసి ఈ నెల 9న మృతి చెందిన గర్భిణీ స్త్రీ శ్రీమతి శివలీలకు సంబంధించిన ఐపి రిజిస్టర్, ఓటి రిజిస్టర్, ల్యాబ్ రిపోర్ట్స్, స్కానింగ్ రిపోర్ట్స్, సి-సెక్షన్ రిజిస్టర్ డెలివరీ రిజిస్టర్ తనిఖీచేసి, రికార్డులను, రిపోర్టులను, తీసుకోవడం జరిగింది, తదనంతరము ఈ కేసుకు సంబం ధించిన రిపోర్టును జిల్లా కలెక్టర్‌కు సమర్పిస్తామని తెలిపారు. అనంతరం సూరజ్ క్లినిక్ చింతల పేట గద్వాల కూడా ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో ఈ క్లినిక్ లో క్వాలిఫైడ్ డాక్టర్ కాకుండా ఇతర వ్యక్తులు రోగులకు చికిత్సలు అందిస్తుండటంతో నోటీసు జారీ చేశారు. తనిఖీ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో పాటు కే .మధుసూదన్ రెడ్డి ఇంచార్జ్ - డిప్యూటీ. డెమో, జి. నరసయ్య క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ ఇన్చార్జ్ పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్,
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి,
కోడేరు, తాడూరు, పదర, ఉప్పునుంతల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456